# విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

గురువారం 10 జూలై 2025 | 8 పేజీలు

'నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి, కార్మికులు సాధించుకున్న చట్టాలను సంరక్షించాలి లేదంటే ట్రేడ్ యూనియన్లు, కార్మిక, కర్షకులు, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేయక తప్పదు' అంటూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. బుధవారం జరిగిన దేశ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఒంగోలులో ఆయన పాల్గొని కార్మికులకు మద్దతు తెలిపారు. పోరాటాల ద్వారానే హక్కుల సాధన సాధ్యమని, ఇదే ఏకైక మార్గమని కార్మికులకు సూచించారు.

# సమ్మె..సక్సెస్

- జిల్లా వ్యాపితంగా ర్యాలీలు, నిరసనలు
- కేంద్ర, రాష్ట్ర కార్మిక, కర్షక, ఉద్యోగ వ్యతిరేక విధానాలపై నిరసన గళం
- నాలుగు లేబర్ కోడ్‌లు రద్దుచేయాలంటూ డిమాండ్
- విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలోనే నడపాలంటూ నినాదాలు
- ఒంగోలులో సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**విశాలాంధ్ర-ఒంగోలు :** కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాపిత సమ్మెలో భాగంగా జిల్లాలో నిర్వహించిన సమ్మె, నిరసన కార్యక్రమాలతో సమ్మె విజయవంతమయ్యింది. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో కార్మికులు, కర్షకులు, రైతులు, ఉద్యోగులు, ప్రజలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, కర్షక, రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దశాబ్దాల పాటు కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను, హక్కులను హరించే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు ఉన్నాయని, వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగానికి లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీల మేరకు వెంటనే

మిగతా 2 లో ...


**కదం తొక్కిన కార్మిక దండు**
కార్మిక హక్కులను కాపాడుకుందాం

2 లో..

**గర్జించిన కార్మికులు**
లేబర్ కోడ్స్ రద్దు చేయాలంటూ రేపల్లెలో భారీ ర్యాలీ



విశాలాంధ్ర దినపత్రికకు
73వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అక్షరసత్యాలతో.. అభ్యుదయ భావాలతో ప్రజలకు చేరువైన విశాలాంధ్ర తెలుగు దినపత్రిక 73వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు, జర్నలిస్టులకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర 73 వార్షికోత్సవం

ఎం. విజయ కుమారి, ఏ.ఈ.
ఎస్. రజనీకుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్
కె. చెన్నారెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్
గృహనిర్మాణశాఖ, బేస్తవారిపేట, ప్రకాశం జిల్లా

విశాలాంధ్ర దినపత్రికకు
73వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అక్షరమే ఆయుధంగా, ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న విశాలాంధ్ర తెలుగు దినపత్రిక 73వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు, జర్నలిస్టులకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర 73వ వార్షికోత్సవం శుభాకాంక్షలు

మంచా సాయి
మాల మహానాడు జిల్లా అధ్యక్షులు
బేస్తవారిపేట, ప్రకాశం జిల్లా.

విశాలాంధ్ర దినపత్రికకు 73వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అక్షరమే ఆయుధంగా, ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న విశాలాంధ్ర తెలుగు దినపత్రిక 73వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు, జర్నలిస్టులకు శుభాకాంక్షలు

భీమవరం నారాయణ
థియేటర్ అసిస్టెంట్, ఏరియా వైద్యశాల, గిద్దలూరు
పి. తిరుపతమ్మ
ఏ.ఎన్.యం., బేస్తవారిపేట, ప్రకాశం జిల్లా.

# కదం తొక్కిన కార్మిక దండు

● కార్మిక హక్కులను కాపాడుకుందాం ● కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు

**విశాలాంధ్ర - బాపట్ల టౌన్ :**
మోడీ అమలు చేస్తున్న కార్మిక,కర్షక చట్టాలకు వ్యతిరేకంగా బాపట్లలో బుధవారం కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక కార్మిక సమ్మె విజయవంతం అయ్యింది. ఏఐటీయూసీ, సీఐటీయూ,ఐఎఫ్టీయూ అనుబంధ సంఘాల నుంచి వందలాది మంది కార్మికులు, కర్షకులు రోడ్లపైకి వచ్చి మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేసి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలంటూ కదం తొక్కారు.మోడీ పాలనలో కార్మిక,కర్షక వర్గం పెను ప్రమాదంలో పడిందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ విమర్శించారు. కార్మికులను కట్టు బానిసలను చేసి కార్పొరేట్లకు ఊడిగం చేయించేలా నాలుగు లేబర్ కోడ్లు ఉన్నాయని ధ్వజమెత్తారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న కార్మిక ద్రోహాన్ని తిప్పి కొట్టి, లేబర్ కోడ్స్‌ను పెంచిన పది గంటల పని విధానం కార్మిక హక్కులు హరించే విధంగా ఉన్నాయన్నారు.కార్మికుల పోరాడి సాధించిన 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చారని పేర్కొన్నారు. కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే విధంగా బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలలో మార్పులు చేసిందని ఆ మార్పులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 8 గంటల పనిని 12 గంటలకు పెంచటం రాష్ట్ర ప్రభుత్వం 8 గంటలను 10 గంటలకు పెంచడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస వేతనాలు పెంచాలని కార్మికులు స్కీం వర్కర్లు కోరుతూ ఉంటే పెంచకపోగా కార్మికులు పని గంటలు పెంచడంతో, వేతనాలు తగ్గిపోయాయన్నారు. ఇప్పటికే మహిళలపై లైంగిక వేధింపులు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, అలాంటిది రాత్రిపూట పనులు చేయిస్తే మహిళలకు రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించి, కనీస వేతన చట్టాలను అమలు చేయకుంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మోడీ పాలనకు కార్మికులు ఘోరీ కడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గర్జించిన కార్మికులు

● లేబర్ కోడ్స్ రద్దు చేయాలంటూ రేపల్లెలో భారీ ర్యాలీ ● బస్టాండ్ సెంటర్లో కార్మికుల మానవహారం

**విశాలాంధ్ర - రేపల్లె :**
ఏఐటీయూసీ, సిఐటియు, ఏఐఎఫ్టీయూ న్యూ, కార్మిక సంఘాలు ఉమ్మడిగా బుధవారం పట్టణంలో నిర్వహించిన సమ్మెలో భాగంగా రేపల్లె బస్టాండ్ వద్ద నుండి రింగ్ రోడ్డు వరకు భారీ ప్రదర్శన చేశారు. బస్టాండ్ సెంటర్లో మానవహారంగా నిరసన తెలపటం, ఈ ప్రదర్శనలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు. ఈ నిరసనలో ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్,రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఏం.శోభారాణిలు మాట్లాడుతూ దేశంలో కార్మికవర్గం కేంద్ర ప్రభుత్వం కార్మికవ్యతిరేక విధానాలును ఉమ్మడిగా తిప్పికొడదామని,కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దుచేయాలని,జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ప్రైవేటీకరణ విధానాన్ని రద్దు చేయాలని,కనీసవేతనం 26వేలు ఇవ్వాలి,ధరల పెరుగుదలకు పరిహారంతో పాటు 5 సంవత్సరాలకోసారి కనీసవేతనాల సవరణ చేయాలన్నారు.అంతేగాక కేంద్రంలో 8వ వేతన సంఘాన్ని,రాష్ట్రంలో 12వ వేతన సంఘాన్ని నియమించాలని,ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్,అగ్నిపథ్ స్కీములను రద్దు చేయాలన్నారు సమ్మెలో అంగన్వాడి వర్కర్స్,హెల్పర్స్,రైస్ మిల్ ముఠా, సివిల్ సప్లయర్స్ ముఠా,ఆశా వర్కర్లు,ఆటో డ్రైవర్లు, సుమో డ్రైవర్లు,ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు,బజార్ ముఠా వర్కర్ల, మున్సిపల్, ఇంజనీరింగ్, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు ఉమ్మడిసమావేశంలో ఏఐటీయూసీ, సీఐటియు,ఎఫ్టియు న్యూ కేంద్ర కార్మికసంఘాలు, రైతు కూలీ సంఘం ఆంధ్రప్రదేశ్ నాయకులు కే.ఝాన్సీ, ఎం. ఈశ్వరరావు,ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు పడమటి బిక్షాలు, సింగం వాణిశ్రీ, రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మండవ శోభారాణి, ఈశ్వరరావు, రాఘవ, సుబ్బారావు, మున్సిపల్ వర్కర్లు బెజ్జ ముఖర్జీ,శీలం కోటయ్య, ముత్యాల దుర్గారావు,భూపతి వెంకటేశ్వరరావు,ఇసుకపల్లి హమాలి కార్మికులు కర్ర రవిబాబు, బొల్లెద్దు రత్న కిరణ్, చేబ్రోలు సునీల్, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## సమ్మె..సక్సెస్

(మొదటిపేజీ తరువాయి)

పండించిన పంటకు డాక్టర్ స్వామి నాధన్ సిఫార్సుల మేరకు గిట్టుబాటు ధర కల్పించి,వాటికి చట్టబద్ధత చేయాలని, కేరళా తరహా రుణవిమోచన చట్టాన్ని దేశవ్యాపితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే నడపాలని, పరిశ్రమకు ప్రభుత్వం స్వంత ఉక్కు గనులను కేటాయించాలని కోరారు.

**ఒంగోలులో.....**

జూలై 9 తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా జిల్లా కేంద్రమైన ఒంగోలులో విజయవంతంగా నిర్వహించారు. స్థానిక కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్‌లు, సంయుక్త కిసాన్ మోర్చ, వామపక్ష పార్టీలు, రైతు కూలీ సంఘాలు ఆధ్వర్యంలో ఒంగోలు డిపో నుండి అద్దంకి బస్ స్టాండ్,మస్తాన్ దర్గా, ట్రంకు రోడ్డు, చర్చి సెంటర్ మీదుగా కార్మిక ,కర్షక ర్యాలీ ప్రదర్శన కలెక్టరేట్ వరకు జరిగింది అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు ఏఐటియుసి నగర్ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు,సిఐటియు ఒంగోలు నగర్ కార్యదర్శి టి మహేష్ అధ్యక్షత వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ పోరాటాల ద్వారా మాత్రమే కార్మికులు తమ హక్కులను సాధించుకోగలరన్నారు. హక్కుల సాధనకు పోరాటమే ఏకైక మార్గమన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం స్వదేశీ ,విదేశీ పెట్టుబడుదారుల ప్రయోజనం కోసం కార్మికులు చట్టాలను కట్టుబానిలకు,మార్చే నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిందన్నారు. వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని,,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ,కార్మికులను పర్మినెంట్ చేయాలని ,స్కీమ్ వర్కర్లు కార్మికులుగా గుర్తించాలని, సుప్రీం కోర్డు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలన్నారు. విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే నిర్వహించాలని, ఈ పాటికే తీసివేసిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికైనా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం,రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు గళం విప్పారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు, దేశ ప్రయోజనానికి వ్యతిరేకంగ ప్రభుత్వ ,విద్యుత్తు, రవాణా బ్యాంకు ఇన్సూరెన్స్, టెలిఫోన్ ,స్టీలు ప్లాంటు తదితరు ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటికరిస్తూ, విశాఖ స్టీల్ ప్లాంట్ కాకుండా కార్మికుల అడ్డుకుంటున్న ప్రైవేటీకరణ వలన కార్మికులు ప్రజలపై మరింత భారం పడుతుందన్నారు. దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెలో ఉద్యోగ కార్మిక కర్షిక పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారని తెలియజేశారు, ఇప్పటికైనా కేంద్రంలో మోడీ ప్రభుత్వం కళ్ళు తెరిచి లేబర్ కోడ్‌లను ఆపాలని సమ్మె డిమాండ్ చేశారు.లేని పక్షంలో రానున్న రోజుల్లో యావత్తు కార్మిక వర్గం రోడ్లపైకి వచ్చి ఉద్యమాన్ని మరింత ఉధ్రితం చేస్తారని హెచ్చరించారు. ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కొత్త కోట వెంకటేశ్వర్లు,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి,చీకటి శ్రీనివాస్,ఐఎఫ్టియు ఎం ఎస్ సాయి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా జిల్లాలో సంక్షేమలో ఉన్న గ్రానైట్ డిజైన్ ప్లేట్లు, ఇతర పరిశ్రమలు రాయితీలు ఇవ్వాలని, కార్మికులకు ఉపాధి కల్పించాలని, కనిగిరి నిమ్జ్,దొనకొండ పారిశ్రామిక కారిడాల్లో పరిశ్రమలు స్థాపించి ఉపాధి కల్పించాలని, జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఈఎస్ఐ హాస్పిటల్ అన్ని సదుపాయాలతో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ వలన పని ప్రదేశంలో కార్మికులకు రక్షణ,ఆరోగ్య భద్రత పనిగంటలు, వారపు సెలవులు, లీవ్‌లు తదితర హక్కుల కోల్పోతారని, కొత్తగా పెట్టే ఫ్యాక్టరీల తమ అనుకున్నంత కాలం, కార్మికచట్టాలను నిరోధించవచ్చన్నారు.ఈపీఎఫ్ మొదలు కొత్త ఫించన్‌లు పెట్టి కార్మికుల డబ్బులు ఎనిమిది లక్షల కోట్లు షేర్ మార్కెట్లో తరలించారని, అనేక రకాల బెనిఫిట్స్ ను అందించకుండా ఈఎస్ఐ ప్రత్యామ్నాయంగా కేవలం మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యం చేసేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కె మాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగిన 22 సమ్మెలకు , ఈ సమ్మెకు చాలా వ్యత్యాసం ఉందని,ఇతర డిమాండ్లు ఉన్న అన్నిటిలోనే లేబర్ కోడ్స్ కావడం ప్రధాన అంశమని, లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే కార్మికులు బానిసలుగా మారిపోతారని, లేబర్ కోర్సు అమల్లోకి వస్తే సంఘం పెట్టుకునే హక్కు పోతుందని గత పది సంవత్సరాల నుంచి అనేక కార్మిక చట్టాలు వ్యతిరేకంగా నిర్ణయం చేస్తున్నారు. అలాగే కార్మికులకు సమ్మె చేసే హక్కు కూడా కోల్పోతుందని తెలియజేశారు. ఈ సమ్మెకు వామపక్ష పార్టీలుగా పూర్తి మద్దతు ఉంటుందని, భవిష్యత్తులో జరిగే పోరాటానికి కూడా ఆందోళన పోరాటాలు పాల్గొంటామని తెలియజేశారు. కిసాన్ మోర్చ్ జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు చిట్టి పాటి వెంకటేశ్వర్లు ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావు, కంకణాల ఆంజనేయులు, మాట్లాడుతూ డాక్టర్ సోమనాథ్ కమిషనర్ సిఫారస్‌లకు అనుగుణంగా పంటకు కనీసం మద్దతు ఇవ్వాలని, అంతరాష్ట్ర వలస కార్మిక చట్టాల్ని పునర్దించాలని,ఉపాధి హామీ పథకం లో 200 రోజులు పనులు రోజుకి రూ.600 కనీసం ఇవ్వాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణాల్లో కూడా విస్తరించాలని, గ్రామీణ కార్మికులకు ఉపాధి కల్పించాలని, సమ్మెకు రైతు వ్యవసాయ కూలీ సంఘాలు మద్దతు తెలియజేశారని తెలిపారు. ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అయ్యప్ప రెడ్డి, ఏ.పీ మెడికల్ యూనియన్ ఒంగోలు బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ చిరంజీవి, కె.జె కృష్ణమోహన్, స్కీం వర్కర్స్ అంగనవాడి యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదం అన్నపూర్ణ, పట్టణ ఆర్పీలు ఆర్ రాజలక్ష్మి, ఆశ జిల్లా నాయకులు మేరీ మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీలు ప్రభుత్వాలు మారినప్పుడల్లా స్కీం వర్కర్స్ పై, కార్మికుల తొలగింపులు పెరుగుతున్నాయని, అలాగే అతి తక్కువ వేతనాలతోటి పని భారం పెంచి, ఉపాధి భద్రత లేకుండా కనీస వేతనాలు చెల్లించకుండా కనీస కార్మిక చట్టాలు అమలు చేయకుండా స్కీం వర్కర్స్ కార్మికులకు న్యాయం చేయాలని చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ రాజేష్ రత్నాకర్, ఏపీజీబీ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ శ్రీనివాసరావు, కె రమణయ్య, వంశీ ,ఎల్ఐసి ఎంప్లాయిస్ ఒంగోలు బ్రాంచ్ కార్యదర్శి పారా శ్రీనివాసరావు మెడికల్ అండ్ హెల్త్ రాష్ట్ర కార్యదర్శి తాళ్లూరు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రిసిటీ యూనియన్ జిల్లా అధ్యక్షులు జీవీరాగయ్య, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ జిల్లా నాయకులు బాబురావు, వెంకయ్య మాట్లాడుతూ కార్మిక చట్టాలు పై జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెకు పూర్తి మద్దతు సంఘీభావం ఉంటుంది తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఒంగోలు నగర నాయకులు జి రమేష్, దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, ఏఐటి యుసి నాయకులు సుభాన్ నాయుడు, సలార్ ,బేవరేజ్ ముఠా రాష్ట్ర నాయకులు లోకేష్,ఏపీ మెడికల్ ట్రిప్స్ యూనియన్ ఒంగోలు బ్రాంచ్ నాయకులు జె ఉదయ్ కిరణ్, ఆర్ ఆంజనేయులు, గోపి రాము, వెంకటేశ్వర్లు మున్సిపాలిటీ యూనియన్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసరావు టి విజయ జి నరసింహ, ఎల్ఐసి ఏజెంట్లు జిల్లా నాయకులు బి.వెంకట్రావు, నాయుడు ముఠా యూనియన్ నాయకులు పి గోపి,ఎం వెంకట్రావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం అంకమ్మరావు, భవన్ నారాయణ తోపుడు బండ్లు యూనియన్ నాయకులు ఎం లక్ష్మీనారాయణ, సురేష్, ఆటో యూనియన్ వర్కర్స్ నాయకులు ఎస్.కె వెంకట్రావు శ్రీనివాసరావు అంగన్వాడి యూనియన్ నాయకులు కె.వి సుబ్బమ్మ, కే.ఏమిమా, సంధ్య శోభ, శ్రీదేవి, మహాలక్ష్మి, మహిళా సంఘం నాయకులు జి ఆదిలక్ష్మి, పద్మ, రాజేశ్వరి విద్యార్థి సంఘం నాయకులు వీరస్వామి, అజయ్, మహేష్ సిపిఐ ఎంఎల్ నాయకులు లలిత కుమారి, సిపిఐ రెడ్ స్టార్ పార్టీ నాయకులు పి సాగర్, లేబర్ పార్టీ రాష్ట్ర నాయకులు దాసరి సుందరం, జర్నలిస్టు సంఘాల నాయకులు ఎస్వి బ్రహ్మం, గొట్టిపాటి నాగేశ్వరరావు, రైతు సంఘం నాయికులు పెంట్యాల హనుమంతరావు, జె.జయంతి బాబు, ఆర్టీసి యూనియన్ నాయకులు రవి, హరిబాబు, బిఎస్ఎన్ఎల్ నాయకులకు రామారావు, పోస్టల్ నాయకులు ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**ఏఐబీఇఏ ఆధ్వర్యంలో...**

కేంద్ర కార్మిక సంఘాలు యిచ్చిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఎఐబిఇఎ ప్రకాశం జిల్లా యూనిట్ కూడా సమ్మె చేపట్టడం జరిగినది. జిల్లా వ్యాప్తంగా అన్ని బ్యాంకుల ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈ సమ్మెలో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని బ్యాంకులకు చెందిన ఉద్యోగులు స్థానిక నెల్లూరు బస్ స్టాండ్ వద్ద గల యూనియన్ బ్యాంకు వద్దకు ఉదయం 10.00 గంటలకు చేరుకొని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో పిడిబిఇసిసి అధ్యక్ష, కార్యదర్శులు పి సుబ్బారావు, కె రాజీవ్ రతన్ దేవ్,పి రామయ్య,ఉమాశంకర్, హాసన్, బ్రహనాయుడు దుర్గాప్రసాద్, గాయత్రి తదితరులు నాయకత్వం వహించారు.

# సూపర్ సిక్స్ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

విశాలాంధ్ర – కనిగిరి : కనిగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో'పై మంగళవారం స్థానిక పవిత్ర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కనిగిరి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్ సిక్స్‌తో పాటు పలురకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఆయా హామీలు సంక్షేమ పథకాలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని కదిరి బాబురావు విమర్శించారు. ఎన్నికల సమయంలో హామీలు అమలు చేస్తామని బాండ్ల పై సంతకాలు చేసి మహిళలను, నిరుద్యోగ యువతీ యువకులను, రైతులను, ప్రజలను మోసం చేశారని అన్నారు. ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ దద్దాల నారాయణ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తదితర వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల: విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను సాధించే విధంగా ప్రణాళికలు చేసుకోవాలని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఇమ్మడి చెరువు పాఠశాలను సందర్శించారు. ట్రిపుల్ ఐటి సీట్లు సాధించిన విద్యార్థులు రోహిత్, రిబ్కా, రేచల్, జెస్సికాలను ఆయన సన్మానించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకునే విధంగా ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని చదవాలని ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క స్థితిని బట్టి ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించాలని వారి ఎదుగుదలకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కొండు విజయభాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు ఎస్‌వీఎస్ఎన్ ప్రసాద్, రామారావు, వరలక్ష్మి, ఇందిరా, పాప బత్తిని నాగేశ్వరరావు, కృష్ణయ్య, చంద్రకళ, సుకుమార్, అప్పారావు పాల్గొన్నారు.

## చైర్మన్‌గా నియామకం హర్షణీయం

- బట్టు సుధాకర్ రెడ్డి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్ద దోర్నాల ప్రాథమిక వ్యవసాయ సొసైటీ చైర్మన్గా తన నియామకం హర్షణీయమని బట్టు సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయినట్లు బుధవారం తెలిపారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తన నియామకానికి కృషి చేశారని, అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని రైతులకు సమస్యలను పరిష్కరించి వారికి అవసరమైన సేవలను తన సహకార మద్దతు అందిస్తానని, అలాగే రైతులకు అవసరమైన అని సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. అలాగే సభ్యులుగా కేతు మురళి, సోమేపల్లి శేఖర్ బాబులు సభ్యులుగా నియమించినందుకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కనిగిరి ఏఎంసీ వైస్ చైర్మన్‌గా 'పాలపర్తి'!

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాలపర్తి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. మండలంలోని తూర్పు కట్టకిందపల్లి కాపు సామాజిక వర్గానికి చెందిన పాలపర్తి వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీ క్రియాశీలక రాజకీయాలలో ఉన్నారు. నన్ను గుర్తించి కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి పాలపర్తి వెంకటేశ్వర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలోని పడమర కటికిందపల్లికి చెందిన టీడీపీ నాయకులు యారవ శ్రీనివాసులు సతీమణి రమాదేవిని ఏఎంసీ చైర్మన్‌గా గతంలో నియమించిన విషయం పాఠకులకు విధితమే. చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు ఒకే మండలానికి కేటాయించడం కనిగిరి మార్కెట్ కమిటీ చరిత్రలో మొదటిసారి కావడం విశేషం. అయితే కనిగిరి ఏఎంసీ చైర్మన్ పదవిని ఎస్సీ మహిళకు కేటాయించినట్లు ఒక ప్రముఖ దిన పత్రికలో బుధవారం ప్రకటన రావడంతో ఏది నిజం, ఏది అబద్ధం మో తెలియక ఎన్డీఏ కూటమి నాయకులలో అయోమయం ఏర్పడింది.

## గూట్కా, నిషేధిత పొగాకుని విక్రయిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పాఠశాల లకు దగ్గర లలో గూట్కా,నిషేధిత పొగాకు పదార్థాలు విక్రయించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని దోర్నాల ఎస్సై వి.మహేష్, తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మార్కాపురం డిఎస్పి ఆదేశాలతో మండలంలోని దోర్నాల ప్రభుత్వ పాఠశాల దగ్గరలోని దుకాణాలు తనిఖీ నిర్వహించారు. ఏకలవ్య మోడల్ స్కూల్ నందు పాఠశాలను సందర్శించి విద్యార్థినీ విద్యార్థులతో సమావేశమయ్యారు. ఇటీవల కాలంలో జరుగుతున్న నేరాల పట్ల విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం గుడ్ టచ్,బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు మహిళలపై జరిగే అఘాయిత్యాల పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ తమ తమ లక్ష్యాలను నిర్దేశించుకుని తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను అడియాసలు చేయకుండా ఉన్నతమైన స్థానంలో ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం పరిసర ప్రాంతాలలోని దగ్గరలోని పరిసర ప్రాంతంలోని కొట్లు టీ కొట్లు కిరాణా షాపులను తనిఖీ చేశారు.

## బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ

విశాలాంధ్ర-పొన్నలూరు : భారత ఎన్నికల సంఘం ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బూత్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. బ్యాచ్‌కి 44 మంది చొప్పున బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ.కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లారావు, బూత్ లెవెల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## మాధవ్‌ని కలిసిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర-పామూరు : బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా నియమితులైన పివియన్ మాధవ్ బుధవారం విజయవాడలోని రాష్ట్ర బిజెపి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. పామూరు మండల నాయకులు మర్యాదపూర్వకంగా మాధవన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పామూరు మండల బీజేపీ అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీను మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా ప్రస్థానం మొదలుపెట్టి, పార్టీలో కార్యకర్త స్థానం నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ, ఎమ్మెల్సీగా ఎన్నికై శాసనమండలిలో బిజెపి ఫ్లోర్ లీడర్ స్థాయికి ఎదిగిన మాధవన్ కృషి, పట్టుదల బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికవ్వడం ప్రతి బిజెపి కార్యకర్తకి గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి అసెంబ్లీ బిజెపి నాయకులు పేరమన విజయ్ కుమార్ చారి, మండల బిజెపి ఉపాధ్యక్షులు చామల శ్రీనివాసులు రెడ్డి, మండల కార్యదర్శి పాదే అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## పేరెంట్స్- టీచర్స్ సమావేశాలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - తాళ్లూరు : మోగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ జయప్రదం చెయ్యాలని మండల విద్యాశాఖాధికారి జి.సుబ్బయ్య కోరారు. గురువారం మండలంలోని ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో సమావేశాలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు ప్రజా ప్రతినిధులను, అధికారులను ఆహ్వానించాలని కోరారు. మండల ప్రత్యేక అధికారి కె.వెంకటేశ్వర రావు ఆదేశాల మేరకు సమావేశాల నిర్వహణ పరిశీలకు మండల స్థాయి అధికారులను ఆయా పాఠశాలలకు నియమించినట్లు తెలిపారు.

## రైతులు ఈ- క్రాప్ నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : రైతులు తాము పండిస్తున్న పంటలకు ఈ క్రాఫ్ చేయించుకోవాలని వ్యవసాయ అధికారిణి టి.శిల్ప కోరారు. బుధవారం మండలంలోని మొగులూరు, కే.ఎన్.పురం గ్రామాలలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి రైతు పంట చేసిన తర్వాత ఈ క్రాఫ్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారిని విష్ణు ప్రియ మాట్లాడుతూ పండ్లు తోటలు కూరగాయలు, పూల మొక్కలకి 40శాతం సబ్సిడీ వస్తుందన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు : ఎస్ఐ

విశాలాంధ్ర-సీఎస్‌పల్లి : నేటి బాలలే రేపటి పౌరులని ఎస్సై జి.కోటయ్య అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి డీఎస్పి సూచనలతో మండలంలోని మురుగమ్మి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థినీ విద్యార్థులతో సమావేశమయ్యారు. ఇటీవల కాలంలో జరుగుతున్న నేరాల పట్ల విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం గుడ్ టచ్ బ్యాడ్ టచ్ సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాలు మహిళలపై జరిగే అఘాయిత్యాల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో బడ్డీ కొట్లు టీ కొట్లు కిరాణా షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులతో ఎస్సై మాట్లాడుతూ పాఠశాలల పరిసర ప్రాంతాలలో 100 మీటర్ల లోపు ఉండే బట్టీ కోట్లలో నిషేధిత గుట్కా ప్యాకెట్లను విక్రయించినా నిల్వ చేసినా చట్టరీత్యా నేరమన్నారు. ఎవరైనా నిషేధిత గుట్కాలు అమ్మితే పోలీసులకు లేదా 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం తెలిపిన వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## పంటలకు బీమా చేసుకోవాలి

విశాలాంధ్ర-దొనకొండ: ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు రైతులు బీమా చేసుకుని ప్రీమియం కట్టు కోవాలంటూ ఏఓ వి.బాలక్రిష్ణనాయక్ తెలిపారు. మండలంలోని రామాపురం, లక్ష్మీపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఆయన బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులకు పంటల బీమాపై అవగాహన కల్పించారు. అన్నదాత సుఖీభవ పథకంలో పేరు రాని రైతులు రైతు సేవా కేంద్రాల్లో సిబ్బంది వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రామీణ విత్తనోత్పత్తి పథకంలో భాగంగా కంది విత్తనాలు వ్యవసాయ కార్యాలయంలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామ రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 'పొలం పిలుస్తోంది' సద్వినియోగం చేసుకోవాలి

మండల వ్యవసాయ అధికారి రంగాకృష్ణ

విశాలాంధ్ర-సీఎస్‌పల్లి : పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారి రంగాకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని పెద వరిమడుగు వెంగలాయపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులను ఎక్కువగా వాడాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పెదవరి మడుగు సర్పంచ్ మోతుకూరి నరేంద్ర, మోతుకూరి శ్రీనివాసులు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-పొన్నలూరు : మండల స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు అనుమోలు సాంబ శివరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సుపరిపాలనలో తొలి అడుగు ప్రతి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో గ్రామంలోని ప్రజలకు అందుతున్నాయా లేదా ఆరా తీసి, ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, మై టిడిపి యాప్‌లో నమోదు చేసి, పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మోరు బోయిన మాల్యాద్రి, ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర మండల నాయకులు కంటు గోపి పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమను కార్పొరేట్ శక్తులకు
# దోచిపెడుతున్న ప్రభుత్వాలు

**విశాలాంధ్ర-త్రిపురాంతకం :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల శ్రమను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టాలని చూస్తున్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.శ్రీనివాస్ అన్నారు. త్రిపురాంతకం మండల కేంద్రంలో ఏఐటీయుసి, సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరిగింది. ఈ సమ్మె స్థానిక కాలేజీ సెంటర్ నుండి వై పాలెం సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కార్మికులు ఐక్యత వర్ధిల్లాలి, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి,ఆశా, అంగన్వాడీ, పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వాలు కార్మికుల శ్రమను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టాలని చూస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మండల కార్యదర్శి దాసరి మల్లికార్జున, పట్టణ కార్యదర్శి కాశీం, సిఐటియు నాయకులు లాభన్,గాలిరెడ్డి,ఈశ్వర్ రెడ్డి, చెన్నకేశవులు, జగదీశ్,బాలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు,మోటార్ వర్కర్ డ్రైవర్స్ పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దర్శిలో సమ్మె విజయవంతం

**విశాలాంధ్ర-దర్శి :** కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ఏఐటీయుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే.హనుమంతరావు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా దర్శిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల బంద్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గడియార స్తంభ సెంటర్లో ఏఐటీయూసీ దర్శి నియోజకవర్గ ఉపాధ్యక్షులు జూపల్లి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో హనుమంతరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు వ్యక్తులకు తాకట్టు పెట్టే పనిలో ఉన్నారని ఆయన విమర్శించారు. నరేంద్ర మోడీ మూడుసార్లు ప్రధానమంత్రిగా పనిచేస్తూ ఈ దేశానికి ఏం మేలు చేకూర్చే కార్యక్రమాన్ని చేపట్టారు ఆయన వివరించాలన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతూ సామాన్యుల నడ్డి విరిచే విధంగా ఉన్నాయని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బ్యాంకులను విలీనం పేరుతో గుజరాత్ కు మేలు చేస్తూ మిగతా రాష్ట్రాలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. స్మార్ట్ మీటర్ల పేరుతో ఆదానికి ప్రజాధనాన్ని దోచిపెట్టడానికి నిర్ణయం తీసుకున్నారు తప్ప ప్రజలకు మేలు చేకూర్చే విధంగా ఏ ఒక్క పథకాన్ని గాని, చర్యలు గాని చేపట్టలేదు అని ఆయన అన్నారు. ఏఐవై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి మాట్లాడుతూ నేను అధికారంలోకి వస్తే విదేశాల్లో మూలుగుతున్న నల్లధనాన్ని వెలికి తీసుకొచ్చి ప్రతి పేదవాడికి 15 లక్షలు తమ అకౌంట్లో వేస్తానని చెప్పి మూడుసార్లు అధికారంలోకి వచ్చినా కూడా ఒక్క రూపాయి ఏ ఒక్కరికి వేసిన దాఖలాలు లేవని ఆయన అన్నారు. ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో వివరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులు ఎవరికి మేలు చేస్తాయో ఆ కోడులను ప్రజలకు వివరించాలని కార్మికులకు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఆయన కోరారు. లేనిపక్షంలో ఏఐటీయుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ కాంట్రాక్ట్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి సింగరకొండ శ్రీను, విజయ్, ఆరు నూరి బాబు, కల్లూరి పెద్ద ఆంజనేయులు, మున్సిపల్ వర్కర్ నాయకులు ఇత్తడి ఇర్మియ, గొంగటి శ్రీకాంత్, నవీన్, దావీదు, హమాలి వర్కర్స్ నాయకులు వి.శ్రీను, బిజ్జాల శ్రీను, అరుణమ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కే.శ్రీదేవి, ఆరునూరి నాగమణి, రమాదేవి, ఆదిలక్ష్మి, సామ్రాజ్యం అధిక సంఖ్యలో కార్మికులు, మున్సిపల్ వర్కర్స్, హమాలీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

**విశాలాంధ్ర-యర్రగొండపాలెం :** సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా యర్రగొండపాలెం లోని సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు అన్ని బ్యాంకులను, పోస్టాఫీసును మూయించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న హక్కుల పరిరక్షణకై జరుగుతున్న పోరాటంలో అశేష ఉద్యోగ, కార్మిక, రైతు శ్రేణులు భాగస్వాములు కావాలని తెలిపారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, అప్రెంటిస్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కనీస వేతనం రూ.26,000గా నిర్ణయించి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో అమలు చేయాలన్నారు. ఎన్ పీఎస్ అండ్ సీపీఎస్ పెన్షన్ విధానాలు రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం అమలు చేసి పి.ఎఫ్., ఇ.యస్.ఐ, గ్రాట్యుటీతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలన్నారు. కార్మికులకు రోజుకు 8 గంటలు పని దినాలు కల్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, మండల సహాయ కార్యదర్శి వై వెంకట శివయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, ఆవుల యోగయ్య, ఎస్కే పీరా తదితరులు పాల్గొన్నారు.

## ఆచరణలో సాధ్యం కాని మోదీ మాటలు

**విశాలాంధ్ర - బేస్తవారిపేట :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పే మాటలకు, ఆయన ప్రభుత్వ విధానాలకు పరస్పర విరుద్ధంగా ఉన్నాయని ఏపీ రైతు సంఘం గిద్దలూరు నియోజకవర్గ కార్యదర్శి ధాకాల పుల్లయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం బేస్తవారిపేటలో వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేదలు నిరుపేదలుగా, ధనికులు అత్యంత ధనికులుగా ఎదిగారని లెక్కలతో సహా వివరించారు. కార్పొరేట్ శక్తులకు పన్ను తగ్గించడమే కాక ప్రభుత్వ బ్యాంకులకు వారు బకాయి పడిన రూ.16.61లక్షల కోట్లు ఒక్క కలం పోటుతో రద్దు చేశారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి యేటా రూ.1.45 లక్షల కోట్లు నష్ట పోతుందని తెలిపారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్‌లను ప్రవేశ పెట్టడం వల్ల సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కులను కోల్పోతామని సీఐటీయూ జిల్లా నాయకులు తోట తిరుమల రావు విమర్శించారు. ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగాల ద్వారా సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కాదని, చంద్రబాబు నాయుడు 10 గంటలకు పెంచారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గిద్దలూరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఊరుమార్పు జోషఫ్, ఏఐటీయూసీ నాయకుడు రాతం యోగయ్య, మండల సీఐటీయూ నాయకుడు జి.అబ్రహం, మండల ఏఐటీయూసీ నాయకురాలు ఎ.సరళాదేవి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి.జరీనా, పద్మ, పెయింటర్ యూనియన్ నాయకులు బి. రవి, అంగన్వాడీ కార్యకర్తలు భారతి, బాలేశ్వరమ్మ, ఆయాలు నాగమణి, ఈశ్వరమ్మ, ఏఐటీయూసీ నాయకుడు డి.ఖలీల్ పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లు రద్దుచేయాలని ధర్నా

**విశాలాంధ్ర-నాగులుప్పలపాడు :** బ్రిటిష్ కాలం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్రప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చింది వాటిని రద్దుచేయాలని కోరుతూ బుధవారం దేశవ్యాప్తంగా కార్మిక కర్షక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో నాగులప్పలపాడు బస్టాండ్ సెంటర్‌లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు మండలకార్యదర్శి జి బసవపున్నయ్య, కౌలురైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శి టి.శ్రీకాంత్ మాట్లాడుతూ కార్మికుల పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ వారికి వ్యతిరేకంగా లేబర్ కోడ్‌లను తీసుకురావడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఎన్ రామారావు, కాకాని సుబ్బారావు, సొసైటి సిఐఒ రమేష్, పంచాయతీ కార్మికులు, రైతులు వివిధ ప్రజాసంఘాల నాయకుల తదితరులు పాల్గొన్నారు.

**విశాలాంధ్ర-టంగుటూరు :** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టంగుటూరి ఐ సి డి ఎస్ ఆఫీస్ నుండి బస్టాండ్ సెంటర్ నాలుగు రోడ్ల కోడలు వద్ద ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టంగుటూరి రాముమాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్వదేశీ విదేశీ పెట్టుబడు దారుల ప్రయోజనాల కోసం కార్మికుల్ని కట్టు బానిసలుగా మార్చి లేబర్ కోర్స్ తెచ్చింది. వెంటనే రద్దు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని కాంట్రాక్ట్. ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికుల పర్మనెంట్ చేయాలని స్కీం వర్కర్లని కార్మికులకు గుర్తింపు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయరాదని పెన్షన్ ఉపాధి పద్ధతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ నాయకులు టీ ప్రభాకర్ హేతువా సంఘం నాయకులు కాలుష్య బేగ్ ఐ ఎఫ్ టి యు నాయకులు టి వెంకట్రావు అంగన్వాడి నాయకురాలు పి క్రాంతి ఆశా వర్కర్స్ నాయకురాలు కోటేశ్వరమ్మ సుభాషిని పంచాయతీ వర్కర్స్ నాయకులు పి శ్రీను సివిల్ సప్లై అమాయకు నాయకుడు బాబు టోల్ ప్లాజా యూనియన్ నాయకులు రవి ఈ కోదండ తదితరు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాల అమలుకై సార్వత్రిక సమ్మె

**విశాలాంధ్ర-పొన్నలూరు :** మండలం దేశవ్యాప్త ప్రజా, కార్మిక సంఘాల ఐక్యవేదిక భాగంగా బుధవారం తహసీల్దార్ కార్యాలయం దగ్గర సార్వత్రిక సమ్మె నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కార్మిక కోడ్‌లు రద్దు చేయవద్దని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులను గుర్తించాలని, కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, ఉపాధి హామీ రోజు కూలి 600 ఇవ్వాలని, ఇ ఎస్ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ పుల్లారావుకు కార్మికులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సిహెచ్ వినోద్, అంగనవాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు వై సత్యవతి, సెక్టార్ నాయకులు మధురవాణి, పోలమ్మ, ఎం బి టి వాణి, మీ మల్లేశ్వరి, రామలక్ష్మి, ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు అమ్మాజీ, అవంతి ,నాగలక్ష్మి శ్యామల సిఐటియు మండల నాయకులు సుబ్బయ్య అంగన్వాడి ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లు రద్దు చేసేవరకు కార్మికుల పోరాటాలు

**విశాలాంధ్ర-పామూరు రూరల్ :** లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు కార్మికుల పోరాటాలు ఆగవని సిఐటియు జిల్లా నాయకులు సయ్యద్ హనీఫ అన్నారు. కార్మికుల దేశవ్యాప్త సమ్మెలో భాగముగా బుధవారం మండల కేంద్రమైన పామూరు పట్టణంలో వివిధ రంగాల కార్మికులు సమ్మె చేసి ర్యాలీ నిర్వహించారు. మమ్మీ డాడీ సెంటర్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు జరిగిన కార్మికుల ర్యాలీని ఉద్దేశించి హనీఫ్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ఉద్యోగ కార్మిక రైతు కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుండటం వల్ల దేశవ్యాప్త సమ్మె ను కార్మికులు చేయాల్సి వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఆశ అంగన్వాడి, మధ్యాన భోజనం, స్కూల్ స్వీపర్స్, స్కీం వర్కర్లు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, గ్రామ రెవెన్యూ సహాయకులు, పంచాయితీ స్వచ్ఛభారత్, ముఠా సివిల్ సప్లై, బజార్ ముఠా, ఆటో, ట్యాక్సీ డ్రైవర్స్ పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోదీ ప్రభుత్వం

**విశాలాంధ్ర - తాళ్లూరు :** మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాల రాస్తున్నారని అడ్డుకునేందుకు సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ నాయకులు బోడపాటి హనుమంతరావు తెలిపారు. తాళ్లూరులో బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ, అంగన్ వాడీ, పంచాయితీ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. వెల్లంపల్లి బస్టాండ్ సెంటర్ లో మానవ హారం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. బ్రిటీష్ కాలం నుండి కార్మికుల సాధించిన 29 చట్టాలు రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేస్తున్నారని, కార్మికులకు సంఘాల రిజిస్ట్రేషన్ హక్కు, సమ్మె హక్కు, వేతన చట్టం రద్దు అవుతాయని వక్తలు వివరించారు. సీఐటీయూ నాయకులు రామారావు, వెంకట రత్నం, సుసన్న తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - పర్చూరు : గురూజీ శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షుల వారి 55వ జన్మదినం సందర్భంగా స్థానిక ఆశ్రయ వృద్దుల ఆశ్రమం లోని 25 మంది వృద్ధులకు చీరలు,దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీకృష్ణ సేవా సంస్థాన్ కమిటీసభ్యులు,శిష్య బృందం కర్రి రాజేష్, అనుకోజు ఉమ,గట్టు సారథి,తులసి భువనేశ్వరరావు,కృష్ణంశెట్టి రమేష్ బాబు, కుంచనపల్లి శ్రీనివాసరావు,కొల్లా రాజేశ్వరరావు,ఆశ్రమ నిర్వాహకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను రద్దు చేయాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ రద్దు చేయాలని సీఐటీయూ ప్రతినిధులు అన్నారు.మండలంలోని యద్దనపూడి గ్రామంలో బంద్ నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో టి.రమాదేవి,హేమలత,దేవరాణి,రేవతి రత్నకుమారి,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిప్పతీగలు తొలగింపు

**- విశాలాంధ్ర కథనానికి స్పందన**

విశాలాంధ్ర - సంతమాగులూరు : విశాలాంధ్ర దినపత్రికలో వచ్చిన విద్యుత్ స్తంభంపై పిచ్చి మొక్కలను తొలగించాలి అనే కథనానికి సంతమాగులూరు మండల విద్యుత్ శాఖ ఏఈ దీపక్ రెడ్డి స్పందించారు. బుధవారం పుట్టావారిపాలెం జంక్షన్ వద్ద ఉన్న ఓ పెట్రోలు బంకు పక్కనే ఏర్పాటు చేసిన విద్యుత్ పరివర్తకానికి అను సంధానంగా ఉన్న విద్యుత్ తీగల చుట్టూ అల్లుకున్న పిచ్చి మొక్కల తీగలను విద్యుత్ సిబ్బందితో తొలగింపజేశారు. నూతన దిమ్మె నిర్మాణం చేపడతామని చెప్పారు.

## సహకార సంఘాలకు త్రిసభ్య కమిటీల ఎంపిక

విశాలాంధ్ర - సంతమాగులూరు : మండలం పరిధిలోని మూడు సహకార పరపతి సంఘాల (సొసైటీ)కు నూతన త్రిసభ్య కమిటీలకు చైర్ పర్సన్,ఇద్దరు సభ్యులను ఎంపిక చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.అందులో భాగంగా సంతమాగులూరుకు చైర్‌పర్సన్ అట్లా పెద్ద వెంకటరెడ్డి,సభ్యులుగా ధూళిపాళ్ల చలపతి,చల్లా ఏడుకొండలు ఎంపిక య్యారు.అలాగే కుందుర్రులో చైర్ పర్సన్ కొప్పాక ఏడుకొండలు,సభ్యులు నిడమానూరి నరసింహారావు,కొండేటి శ్రీనివాసరావు నియమితులయ్యారు. అదేవిధంగా కొమ్మాలపాడుకు షేక్ చెన్నుపల్లి సుభాని చైర్ పర్సన్ గాను, సభ్యులుగా గాదె హనుమంతరావు,కె.ఏడుకొండలు ఎంపికయ్యారు. ఈసందర్భంగా నూతన కమిటీలకు సంతమాగులూరు ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.అలాగే మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు,పుట్టావారిపాలెం సర్పంచ్ సన్నెబోయిన గురుయాదవ్, పాతమాగులూరు సర్పంచ్ జిర్రా విజయబాబు,జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి చల్లా వెంకటకృష్ణతో పాటు కూటమి నేతలు సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

# కన్నెర్రజేసిన కార్మిక సంఘాలు

**- ఏఐటీయూసీ, సీఐటీయూ నేతల ధర్నా**

విశాలాంధ్ర - సంతమాగులూరు : జీత భత్యాల కోసం బేరసారాలాడే హక్కులను రద్దు చేసి,నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా 25 కోట్ల మంది కార్మికులు, ఉద్యోగులు, అంగన్వాడీలు,రైతాంగం కన్నెర్రజేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ, సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో అంగన్వాడీలు, ఆయాలు సంతమాగులూరు మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సీఐటీయూ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్.గంగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ, రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వాల కుటిల రాజకీయాలతో కార్మికులు, రైతాంగం ప్రయోజనాలను దెబ్బ తీసేలా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.నిత్యవసర వస్తువులు ఇంధనం, వంట గ్యాస్ ధరలు ఆకాశన్నంటాయని విమర్శించారు. కార్పొరేట్ల కోసం ఉన్నారా కార్మికులు,కర్షకుల బాగోగుల కోసం పాలన చేస్తున్నారని ప్రశ్నించారు. ఇటీవల కాలంలో నెల్లూరు జిల్లా పరిధిలోని ఉలవపాడు మండలం కరేడులో ఇండోసోల్ కంపెనీ కోసం భూసేకరణ పేరుతో 26వేల కుటుంబాలను రోడ్డున పడవేసేందుకు చేసిన ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టారని గుర్తు చేశారు.అదేవిధంగా బాపట్ల జిల్లా పరిధిలోని బల్లికురవ మండలంలోనూ సోలార్ యూనిట్లకు రైతుల నుంచి భూసేకరణ కోసం అధికారులు రాగా వారంతా తిరస్కరించారు.కేంద్రం నిర్ణయాలకు కూటమి ప్రభుత్వం ఆజ్యం పోస్తూ కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్లను దోచిపెట్టేందుకు ఎత్తుగడలా ఉందని ధ్వజమెత్తారు.ఏడాది పాలనలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీల అమలుపై స్పందన లేదని దుయ్యబట్టారు. ఏఐటీయూసీ సంతమాగులూరు మండల నేత కాలేషా ఖాదర్ బాషా మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీయే,రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ద్వంద్వ వైఖరితో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా కార్మికులు హక్కులు, పనిదినాలు,ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. లేనిపక్షంలో దేశంలోని అన్ని సంఘాలు,ప్రజలు ఏకమై ప్రభుత్వాలపై ప్రతిఘటించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నేత చీదర్ల కొండయ్య, సీపీఐ మండల సమితి సహాయ కార్యదర్శి మేకల రమణయ్య,ఏఐటీయూసీ,సీఐటీయూ మహిళా నేతలు యడ్ల కోటేశ్వరమ్మ,ఎస్తేరు రాణి,షేక్.మస్తాన్ బి, అంగన్వాడీలు,ఆయాలు,భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న నరేంద్ర మోడీ

**సీపీఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ**

విశాలాంధ్ర - రేపల్లె : దేశ సంపదను అదాని,అంబానిలకు దోచిపెడుతూ కార్మికుల హక్కులను కాలు రాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు పిలుపుమేరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం పట్టణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు,భవన నిర్మాణ కార్మికులు,కార్మికులు నిరసన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని,పది గంటల పని విధానాన్ని రద్దు చేయాలని,కనీస వేతనం రూ 26 వేలు చెల్లించాలని,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను క్రమ బద్ధీకరించాలని,ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని,భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న 44 చట్టాలలో 29 చట్టాలను రద్దుచేసి కార్పోరేట్ కంపెనీలకు అనుగుణంగా నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి రద్దు చేసిన కార్మిక చట్టాలను ధరించాలని కార్మికులందరికీ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిరంశెట్టి శ్రీనివాసరావు, చొక్కాకుల శివశంకర్, భానుమూర్తి,పోతురాజు,రాజ్యలక్ష్మి,బి.దుర్గాప్రసాద్,టి. సాంబశివరావు,భవన నిర్మాణ కార్మికులు శ్రీను,లక్ష్మీ, భాగ్యం,ఆటో యూనియన్ నాయకులు కొలుసు నరేష్,బి.నాగయ్య,కొలుసు గౌరీ, గొరిపర్తి వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, కూచిపూడి గోపి,కొలుసు శ్రీను, ఎఐవైఎఫ్ అధ్యక్షులు వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాల్లో అన్నదాత సుఖీభవ అర్హుల జాబితా ప్రదర్శన

విశాలాంధ్ర - సంతమాగులూరు : మండలం పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించిన అర్హుల జాబితాను నోటీసు బోర్డు నందు ప్రదర్శించినట్లు సంతమాగులూరు మండలం వ్యవసాయాధికారి షేక్ సైదా పేర్కొన్నారు.బుధవారం ఫత్తేపురం,బండివారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు.ఈసందర్భంగా ఏవో మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం అర్హుల జాబితాలో పేర్లు లేనివారు ఆ పథకానికి మీకు అర్హత ఉందని భావిస్తే వెంటనే అందుకు సంబంధించిన ధ్రువపత్రాలు,అర్జీలతో రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోనూ గ్రీవెన్స్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.అనంతరం రైతుల తో కలిసి క్షేత్ర స్థాయిలో పంట పొలాలను సందర్శించి పలు సూచనలు చేశారు.ఈకార్యక్రమంలో వీఏఏ ప్రకాశ్, ఏఈఓ మాధురి పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : పోరాటాల ద్వారా సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మారుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన చెరుకుపల్లిలో ఏఐటీయుసి,ఎఐఎఫ్టీయు (న్యూ) ఆధ్వర్యంలో కార్మికులు నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ ప్రదర్శన ఐలాండ్ సెంటర్‌లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ప్రారంభమై సంత బజారు,ఎమ్మార్వో కార్యాలయం,ఖాదర్ ఖాన్ ఆసుపత్రి మీదగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుంది.ఈ సందర్భంగా ఏఐఎఫ్టీయు నాయకులు మర్రివాడ వెంకట్రావు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ అంబానీ,ఆదాని లాంటి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా చట్టాలను మారుస్తుందని ఆయన విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు తమ కూటమి ప్రభుత్వం అధికారులకు వస్తే డ్రైవర్లకు వ్యక్తిగత ప్రమాద చంద్రన్న బీమా పాలసీని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని డ్రైవర్ల కుటుంబ సభ్యులకు ఆరోగ్యశ్రీ పథకం రూ.25 లక్షలు పెంచుతామని,ఈ చలానా 30 శాతం తగ్గిస్తామని చేసిన వాగ్దానాలు అమలు చేయకుండా మోసం చేశారని విమర్శించారు. ఎఐఎఫ్టీయు (న్యూ) నాయకులు కె. సీతారామయ్య,వీరప్రసాద్,జగ్గారావు పార్వతి, కారుమూరు మోహన్‌రావు,రామకృష్ణ,ఆటో యూనియన్ నాయకులు జేమ్స్,ఎం. సురేష్, సుబ్బు, దేవరాజు, ఏఐటీయూసీ నాయకుడు బండారు శ్రీనివాసరావు, ఒబులశెట్టి రమేష్,విష్ణు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పొగాకు ఉత్పత్తుల విక్రయం తగదు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : విద్యార్థులకు పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చీరాల రెండవ పట్టణ పోలీసు స్టేషన్ సీఐ నాగభూషణం అన్నారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్‌లో భాగంగా విద్యా సంస్థల సమీపాన ఉన్న దుకాణాలు,బడ్డీ కొట్లను విస్తృతంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులను విద్యార్థులకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులు సీసీ ఆర్ సీ కార్డులు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చీరాల మండలం విజయనగర్ కాలనీ, ఈపురుపాలెం గ్రామాలలో చీరాల మండల వ్యవసాయ అధికారి పి.నిర్మల దేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క కౌలు రైతు సీసీ ఆర్ సీ కార్డు పొందాలన్నారు.కార్డుల కోసం గ్రామ వ్యవసాయ సహాయకులను,గ్రామ రెవెన్యూ అధికారిని కలిసి పొందవచ్చునని తెలిపారు.కార్డుల వలన ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు నష్టపరిహారం పొందడానికి అవకాశం ఉంటుందన్నారు.పంటల భీమా పొందడానికి అవకాశం ఉంటుందని,ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వెటర్నరీ అసిస్టెంట్ పి.అవినాష్ మాట్లాడుతూ రైతులు ఒక్కొక్క పశువుకు రూ.300 లు చెల్లించి భీమా చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీఏఏలు ధీరజ్,శ్రావ్య,ఆఫీయాలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పంటల బీమా చెల్లించాలి

విశాలాంధ్ర - మార్టూరు : ఖరీఫ్ సీజన్లో పంటల బీమా కోసం మిర్చి,మినుము,వరి పంటలను నోటిఫై చేశామని ఈనెల 31 వ తేదీ లోపు రైతులు బీమా ప్రీమియం చెల్లించుకోవాలని వ్యవసాయ శాఖ ఏడిఏ కే.సుదర్శన్ రాజు అన్నారు.మండలంలోని కోలలపూడి గ్రామంలో మంగళవారం రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.త్వరలో సొసైటీల ద్వారా రైతులకు ఎరువులు పంపిణీ చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.జులై రెండవ వారంలో పంటల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమాల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది గోపి కిరణ్ స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఆరేపల్లి,తూర్పుపాలెం గ్రామల్లో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో మండలంలోని రైతులు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అన్నారు.బుధవారం ఆయన ఆరేపల్లి,తూర్పు పాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు కే.ప్రియాంక,రామకృష్ణ,ప్రేమ్ కుమార్ గ్రామ వ్యవసాయ సహాయకులు జోహిత రైతులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఏఐటియుసీ,ఇతర కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చీరాలలో విజయవంతం అయ్యింది.ఐటిసి కంపెనీ కార్మికులు, కొన్ని జాతీయ బ్యాంకుల ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. ఏఐటియుసీ ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీ నిర్వహించి ముక్కోణం పార్కు వద్ద మానవ హారం నిర్మించారు.ఈ సందర్భంగా ఏఐటియుసీ చీరాల అధ్యక్ష కార్యదర్శులు దేవతోటి నాగేశ్వర రావు,బాసిపైడయ్యలు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి సారథ్యంలోని ఎన్డియే ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాదని నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకుని వచ్చి కార్మికుల హక్కులను హరించాలని చూస్తున్నద న్నారు.నాలుగు లేబర్ కోడ్‌లు అమలైతే కార్మికులు పోరాడి సాధించు కున్న హక్కులను కోల్పోతార న్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు సంస్థలకు వాటిని కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటు పరం కాకుండా 1600 రోజులకు పైగా కార్మికులు ఉద్య మాలు చేస్తున్నారన్నారు.కార్మికుల హక్కులను కాల రాసే లేబర్ కోడ్‌ల అమలును విరమించు కోవాలని,ప్రభుత్వ రంగ సంస్థలను అభివృద్ధి పేరుతో కొద్దిమంది పారిశ్రామిక వేత్తలకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు.కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా సమ్మెలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసీ సీనియర్ నాయకులు అచ్యుతుని బాబూరావు,చిరమల ప్రకాష్ బాబు,ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోటి దాసు,కార్మికులు,మహిళలు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ధర్నా

విశాలాంధ్ర - నిజాంపట్నం : కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా నాయకులు ఎన్. శివశంకర్ అన్నారు. దేశ వ్యాప్తంగా కార్మిక సమస్యలపై జరుగుతున్న సమ్మెలో భాగంగా బుధవారం నిజాంపట్నం తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు.అనంతరం ప్రదర్శనగా బస్టాండ్ సెంటర్లో మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా నాయకులు ఎన్.శివశంకర్, నిజాంపట్నం మండలం సీఐటీయూ కన్వీనర్ చెన్ను ప్రహ్లాదుడు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఉష మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులను బానిసలుగా చేసే విధంగా కేంద్రప్రభుత్వం లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని,ఈ లేబర్ కోడ్స్ అమలు అయితే సంఘం పెట్టుకోవటానికి,సమ్మె చేయటానికి,కనీస వేతనాలు,పెన్షన్ ప్రావిడెంట్ ఫండ్ అడగటానికి కార్మికులకు ఇప్పటివరకు ఉన్న హక్కులు కోల్పోతారని చెప్పారు. ప్రమాద పరితమైన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ధరల పెరుగుదలకు పరిహా రంతో పాటు కనీసవేతనాల సవరణచేయాలన్నారు. సిఐటియు ఆశ,అంగన్వాడి,ఆటో వర్కర్స్ నాయకులు పీతా సురేష్,శకుంతల వరలక్ష్మి, గాయత్రి,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## లేబర్‌కోడ్ బిల్లును రద్దు చేయాలని ర్యాలీ

విశాలాంధ్ర - మార్టూరు : కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ బిల్లులను రద్దు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ కార్మిక హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా సమ్మెలో బుధవారం మార్టూరులో సిఐటియు ఆధ్వర్యంలో మాటూరు ప్రభుత్వాసుపత్రి నుండి గన్నవరం రోడ్డు నాగరాజు పల్లి సెంటర్ మీదగా ఎస్బిఐ వద్ద పెద్ద ఖానా వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం బిజెపి నరేంద్ర మోదీ కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికుల హక్కులను కాలరాసే విధగా లేబర్ కోడ్ బిల్లును తీసుకురావడం జరిగిందని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నా కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని,కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలన్నారు.నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే విధానాన్ని నిలుపుదల చేయాలన్నారు.రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని,అసంఘటితర కార్మికులకు పని భద్రతా కల్పించాలని రవాణా రంగంలో చట్ట సవరణ నిలిపిదాల చేయాలన్నారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల యొక్క డిమాండ్స్‌ను పరిశీలన చేయాలని కార్మికుల పొట్ట కొట్టే విధానాలను వీడనాడాలని సందర్భంగా డిమాండ్ చేశారు.కార్యక్రమం సిఐటియు నాయకులు బత్తుల హనుమంతరావు,ఆశ వర్కర్లు,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. బిల్లును ఆంధ్ర రాష్ట్రంలోనే ప్రభుత్వం ప్రతిపక్షాలు బలపరిచాయాన్ని కార్మికులు తమ ఆవేదనను ఈరోజు సమ్మె రూపంలో తెలియజేయడం జరిగిందన్నారు.మార్టూరు ప్రాంతంలో స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న అంగన్వాడి ఆశా మధ్యాహ్నం భోజనం కార్మికులు పెద్ద ఎత్తున ఈ సమ్మెలో పాల్గొనటం జరిగిందని,కార్మికుల గొంతు నొక్కే లేబర్ కోడ్ బిల్లును వెంటనే రద్దు చేయాలన్నారు.

## నేడు మేదరమెట్లలో మెగా పేరెంట్స్ అండ్ ఉపాధ్యాయుల సమావేశం 2.0

విశాలాంధ్ర - బాపట్ల : మెగా పేరెంట్స్ అండ్ ఉపాధ్యాయుల సమావేశం 2.0 జిల్లా స్థాయి కార్య క్రమం కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పాఠశాలలోనే జరుగుతుందన్నారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరవుతారని తెలిపారు.తల్లిదండ్రులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వ్యాఖ్యలకు జనసేన ఖండన

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : నెల్లూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గుంటుపల్లి తులసికుమారి ఖండించారు.బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.మహిళలను అవమానకరంగా, అందరి ముందు మాట్లాడటం వైసీపీకి బాగా అల వాటని ఆమె విమర్శించారు.అదేవిధంగా, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గురించి ఇటీవల నాయకులు,కార్యకర్తలు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఇదే విధంగా మాట్లాడటం వల్ల వైసీపీ 151 నుంచి 11 సీట్లకు పరిమితమైందని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేశారు.పవన్ కళ్యాణ్ పై,ఇదేవిధంగా అవాకులు చవాకులు పేలితే వచ్చే ఎన్నికలలో ఆ 11 సీట్లు కూడా రావని ఆమె వైసీపీ నాయకులను, కార్య కర్తలను హెచ్చరించారు. కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ, పసుపులేటి మహేష్, కామిశెట్టి సాయిబాబు, కామిశెటి శివ పార్వతి, సాయిన రాంబాబు, రాజశేఖర్ రెడ్డి,రామారావు, అంకిరెడ్డి అనుష్,కార్తీక్ పాల్గొన్నారు.

# గంజాయి, పొగాకు ఉత్పత్తులపై పోలీస్ ఉక్కుపాదం

- విద్యాసంస్థల పరిసరాలలో విస్తృత తనిఖీలు
- ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్
- విక్రయాలు జరిగితే కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ దామోదర్, హెచ్చరిక

విశాలాంధ్ర-ఒంగోలు: జిల్లాలో విద్యాసంస్థలకు సమీపంలోని పాన్ షాపులు, కిరాణా షాపుల్లో సిగరెట్స్, నిషేధిత ఖైనీ గుట్కాలు, మత్తు కలిగించే చాక్లెట్స్ వంటి వస్తువులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ దామోదర్ హెచ్చరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల పరిధిలో ఉన్న పాన్ షాపులు, కిరాణా షాపుల్లో పోలీసులు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మాదక ద్రవ్యాలపై కఠిన చర్యలతో పాటు, విద్యార్థులు , స్థానిక ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు కూడా నిర్వహించారు. డ్రగ్స్ జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు డ్రగ్స్ వాడకంతో వచ్చే దుష్పరిణామాలపై పోలీసులు మరియు ఈగల్ టీమ్ వారు అవగాహన కల్పిస్తున్నారు. చాలా మంది తెలియకుండానే డ్రగ్స్ కు బానిసలుగా మారుతుండటం మనం చూస్తున్నామని, డ్రగ్స్ వాడకంతో ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తి చివరికి జీవితానికే ప్రమాదం ఏర్పాటుతుంది. సమాజంలో ఉన్న గంజాయి,మాదకద్రవ్యాలు నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వాటిపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని పట్టుబడినా, సంబంధమున్నా చట్టప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుంది. విద్యా సంస్థల పరిసరాల్లో నిషేధిత పొగాకు ఉత్పత్తులు, గంజాయి వంటి మత్తు పదార్థాలను పూర్తిస్థాయిలో నిర్మూలించడమే ఈ డ్రైవ్ యొక్క ప్రధాన ఉద్దేశమని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టామని చెప్పారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, పొగాకు నియంత్రణ చట్టం నిబంధనల ప్రకారం, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాసంస్థలకు వంద మీటర్ల పరిధిలో సిగరెట్లు, మత్తు కలిగించే ఎటువంటి పదార్థాలు విక్రయించకూడదన్నారు. వస్తువులు విక్రయించడంతో విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటుపడి చివరకు వాటికి బానిసలవుతున్న పరిస్థితిని తాము గమనిస్తున్నామని తెలిపారు. ఈ తరహా తనిఖీలను భవిష్యత్తులో విస్తృతంగా కొనసాగిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## హోమియో వైద్యశాల పునర్నిర్మాణానికి నిధులు మంజూరు

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని ఉప్పుటూరులో గల హోమియో వైద్యశాల పునర్ నిర్మాణానికి జడ్పీ నిధులు రూ. 10 లక్షలు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు కృషితో మంజూ రు చేశారని హోమియో వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావును క్యాంపు కార్యాలయంలో బుధవారం కృతజ్ఞతాపూర్వకంగా కలిశారు.డాక్టర్ దాసరి చంద్రశేఖర్ గ్రామ టీడీపీ అధ్యక్షులు వీరాంజ నేయులుతో కలసి మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యే కలిసి ఉప్పుటూరి ప్రభుత్వ హోమియో వైద్యశాల శిథిలావస్థకు చేరుకుందని,తిరిగి పునర్ని ర్మాణం గావించాలని విన్నవించగా,త్వరితగతిన పది లక్షలు జడ్పీ నిధులు మంజూరు చేశారని,అది వారి ప్రజాభివృద్ధి కోసం పాటుపడుతున్న కృషిని సూచిస్తుందని వారికి కృతజ్ఞతలు తెలియజేసి,అభివృద్ధికి ప్రతీకగా అరటి మొక్కను అందజేశారని,త్వరగా వైద్యశాల నిర్మాణం గావించి,ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించడంలో సహాయం చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మరో మూడు నెలల్లో వైద్యశాల నిర్మాణ పనులు పూర్తి అవ్వాలని, ఆదేశాలు ఇచ్చారు.

## గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన

విశాలాంధ్ర-ఒంగోలు: జిల్లా ఎస్పీ దామోదర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది శుక్రవారం పలు పాఠశాలలు/కళాశాలల్లోని విద్యార్థులకు గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్, లైంగిక వేధింపులు, మాదక ద్రవ్యాల వినియోగం వలన జరిగే అనర్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలపై మరియు డయల్ 100/112 సేవల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా విద్యార్థినులకు గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ మధ్య తేడా తెలుసుకోవడం మరియు స్వీయ రక్షణ, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో జరిగే మోసలపట్ల మరియు చట్టాలపై, ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు/మహిళలు/యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కూడా అవగాహన కల్పించారు. బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. పిల్లలు స్మార్ట్ ఫోన్లలో సోషల్ మీడియా వినియోగిస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరణ ఇచ్చారు. ఫేక్ ఎస్ఎంఎస్ లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు నుండి అని ఫోన్లు, వాట్సప్ ద్వారా వచ్చే ఫేక్ లింక్స్, ఫేక్ లోన్ యాప్స్, మీ కెవైసీ పెండింగ్ అని జరిగే మోసాలు, డిజిటల్ అరెస్ట్ అంటూ పోలీస్, సిబిఐ, వివిధ ఉన్నత శాఖల అధికారులంటూ ఫోన్ చేసి డబ్బులు వసూలు చేయడం వంటి ఇతర సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపాలి. విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణ కలిగి, చదువుకున్నటువంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు. ఏదైనా అత్యవసర సమయంలో పోలీసు వారి సహాయం పొందాలంటే అటువంటి సమయంలో సమీపంలోని పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ - 100/112 కు కాల్ చేయడం ద్వారా సత్వర సహాయం అందుతుందని తెలిపారు.

# లేబర్ కోడ్స్ బిల్లును రద్దు చేయాలి

విశాలాంధ్ర - అద్దంకి : కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ బిల్లులను రద్దు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ కార్మిక హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా సమ్మెలో బుధవారం అద్దంకిలో ఏఐటీయూసీ, సిఐటి యు ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. మున్సిపల్ ఆఫీస్ వద్ద నుండి ర్యాలీ ప్రా రంభమై ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ బంగ్లా రోడ్డు ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ నాయకులు కేవీడి ప్రసాద్ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం బీజేపీ నరేంద్ర మోడీ కార్మిక చట్టా లను రద్దుచేసి కార్మికుల హక్కులను కాలరాసే విధాగా లేబర్ కోడ్ బిల్లును తీసుకురావడం జరిగిందని ఈ బిల్లును ఆంధ్ర రాష్ట్రంలోనే ప్రభుత్వం ప్రతిపక్షాలు బలపరిచాయాన్ని కార్మికులు తమ ఆవేదనను ఈరోజు సమ్మె రూపంలో తెలియజేయడం జరిగిందని, దేశ వ్యాప్తంగా లక్షలాదిమంది ఈ సమ్మెలో పాల్గొనడం జరిగిందని,అద్దంకి ప్రాంతంలో స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న అంగన్వాడి ఆశా మధ్యాహ్నం భోజనం, మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున ఈ ఈ సమ్మెలో పాల్గొనటం జరిగిందని కార్మికుల గొంతు నొక్కే లేబర్ కోడ్ బిల్లును వెంటనే రద్దు చేయాలన్నారు. కార్యక్ర మంలో ఏఐటీయూసీ నాయకులు గన్నెపూడి ప్రసాద్,తుమ్మల పూర్ణ చంద్రశేఖర్,సిఐటియు నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, అంగన్వాడి,ఆశా వర్కర్లు, కార్మికులు పాల్గొన్నారు.

## చందలూరులో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని చందలూరు సూజిలపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు.మండల వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతులు తాము సాగు చేసిన పంటలకు పంటల భీమా చేయించుకోవాలని,కౌలు రైతులు సాగు ధృవీకరణ పత్రం సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులు,గ్రామ రెవెన్యూ అధికారి వద్ద పొంది సి.ఎస్.సీ సెంటర్లలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. వరి పంటకు ఎకరాకు రూ.800లు,మిరపకి ఎకరాకు రూ1800లు,కంది,మినుము పంటలకు రూ.400లు ప్రీమియం చెల్లించాలని,ప్రతి పంటకు వాతావరణ ఆధారిత బీమా ఎకరాకు రూ.1900 లు చెల్లించాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు లక్ష్మీ ప్రియ, సర్పంచ్, నాయకులు పి.వేణు,సుబ్బారావు,రైతులు పాల్గొన్నారు.

## 40 మంది క్విస్ ఎన్‌సీసీ క్యాడెట్లకు బి సర్టిఫికెట్

విశాలాంధ్ర-ఒంగోలు: స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 40 మంది ఎన్ సీసీ క్యాడెట్లు ప్రతిభ కనబరిచారు. బీ సర్టిఫికెట్ రాత పరీక్షకు హాజరైన 40 మంది ఏ - గ్రేడ్ లో ఉత్తీర్ణత సాధించి బీ - సర్టిఫికెట్లు పొందారు. 34వ ఆంధ్రా బెటాలియన్ ఒంగోలు క్యాడెట్లకు ఈ సర్టిఫికెట్లు అందించారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన క్యాడెట్లు సీ - సర్టిఫికెట్ కి అర్హత పొందుతారు. బీ - సర్టిఫికెట్ పొందిన క్యాడెట్లు అగ్నివీర్ ద్వారా ఆర్మీలో చేరేందుకు అవకాశం ఉంటుంది. బోనస్ పాయింట్లు వచ్చి ఆర్మీలో ఉద్యోగాలు సాధించేందుకు ఉపయోగపడుతుందని ఎన్ సీసీ విభాగాధిపతి రమణయ్య తెలియజేశారు. క్యాడెట్లను క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జి క్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీగాయత్రి అభినందించారు. ప్రిన్సిపల్ డాక్టర్ హనుమంతరావు, డైరెక్టర్లు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మార్కాపురంలో సమ్మె విజయవంతం

విశాలాంధ్ర-మార్కాపురం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం మార్కాపురం ప్రాంతంలో కార్మిక సమ్మె విజయవంతమైంది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె కాశిం, రాష్ట్ర నాయకులు అందె నాసరయ్య, సీఐటీయూ నాయకులు డీకేఎం రఫీ డి సోమయ్యల ఆధ్వర్యంలో నిరసన జరిగింది. ఈ సందర్భంగా అందె నాసరయ్య మాట్లాడుతూ గత ఏడు దశాబ్దాల కాలంలో ఎన్నడూ లేని విధంగా మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులకు భంగం కల్గించే విధంగా నల్లచట్టాలను తీసుకొస్తుందని విమర్శించారు. 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు.ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె కాశిం మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలతో మరోవైపు చాలీచాలని వేతనాలతో కార్మికులు దుర్భర జీవితాలు గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమ్మె సందర్భంగా పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు మూతపడ్డాయి.


**CHANGE OF NAME & DOB**

I, PADAMVATI mother of No: 15204587X, Rank: HAV, Moraboeena Sivaramaiah, ARTY records, R/o. D.No.9-345, Sri Krishna Nagar, Pattepuram, Near Venugopala Swami Temple, Kopparam, Prakasam District, Andhra Pradesh - 523302, have changed my name from PADAMVATI to MURABOYINA PADMA and my correct date of birth is 01-01-1966 but not 04-04-1963 vide affidavit dated 09-07-2025 before the Notary. Henceforth I will be called as MURABOYINA PADMA (DOB: 01-01-1966) for all purposes.

**CHANGE OF NAME & DOB**

I, SAMBAIAH father of No: 15204587X, Rank: HAV, Moraboeena Sivaramaiah, ARTY records, R/o. D.No.9-345, Sri Krishna Nagar, Pattepuram, Near Venugopala Swami Temple, Kopparam, Prakasam District, Andhra Pradesh - 523302, have changed my name from SAMBAIAH to MURABOYINA SAMBAIAH and my correct date of birth is 01-01-1961 but not 04-04-1953 vide affidavit dated 09-07-2025 before the Notary. Henceforth I will be called as MURABOYINA SAMBAIAH (DOB: 01-01-1961) for all purposes.

## బాలల హక్కులను కాపాడాలి

విశాలాంధ్ర - కర్లపాలెం : బాలల హక్కులను కాపాడుతూ వారికి విద్యను అందించాలని ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి అన్నారు. బుధవారం మండలంలోని కొన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయులకు , పాఠశాల యాజమాన్యం మనకు తగు సూచనలు ఇచ్చారు.రికార్డులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల చేత పాఠశాలలో పనులు చేయించకూడదని, ప్రైవేటు పాఠశాలలో ఆర్.టి యాక్టివ్ ప్రకారం 25శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని, పాఠశాలలో కావాలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి టి.యు మనోరంజని,బాపట్ల జిల్లా జిసిడివో చారులత తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన

విశాలాంధ్ర - నిజాంపట్నం : కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యం అని బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి యేమినేని నరసింహారావు,దిండి గ్రామ టీడీపీ నాయకులు యేమినేని రమేష్ అన్నారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,టీడీపీ నేత అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు మండలంలోని దిండి పంచాయతీ పరిధిలోని గ్రామాలలో బుధవారం నిర్వహించిన సుపరిపాలనలో-తొలి అడుగు కార్యక్రమంలో వారు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బెల్లంకొండ ఏడుకొండలు, తుళ్లూరు శ్రీనివాసరావు,బడుగు రాముడు,టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం,అభివృద్ధి

### - ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం,అభివృద్ధి సాధ్యమని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.బుధవారం మండలంలోని సంగుపాలెం గ్రామంలో మండల మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు.తొలత మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటికి ఇటీవల జరిగిన సర్జరీ గురించి యోగక్షేమాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పీ4 క్రింద బర్మా ఉషకి నీటి కొళాయి ఏర్పాటుకు అంగీకరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నిజం,పిట్టలవానిపాలెం మండల అధ్యక్షుడు అఫ్జల్,గ్రామ పార్టీ అద్యక్షుడు కడియాల వరప్రసాదరావు,క్లస్టర్ ఇన్‌ఛార్జ్ వెంకటపతిరాజు, సీనియర్ నాయకులు లోకయ్య,డాక్టర్ గ్లోరి యానెట్ క్లస్టర్,యూనిట్,బూత్ ఇన్‌ఛార్జ్,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల రక్షణ కోసం ఉద్యమిస్తాం

- ☞ సార్వత్రిక సమ్మె విజయవంతం
- ☞ లేబర్ కోడ్ రద్దు చేసి కార్మిక చట్టాలు అమలు చేయాలి
- ☞ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ డిమాండ్

విశాలాంధ్ర - కనిగిరి : ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ నాయకులు ఖాసిం పీరా అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు దంతులూరి దీపిక అధ్యక్షతన బుధవారం కనిగిరిలో భారీ జన సందోహం నడుమ ర్యాలీలో అలాగే ఆర్డీఓ కార్యాలయం వద్ద నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల, రక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించి పాలకులకు తమదైన శైలిలో గుణపాఠం చెబుతామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేయకుండా తక్షణమే నిలుపుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడీ కార్మికుల నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తే కార్మికుల హక్కులు, రక్షణ కనుమరుగైతాయని కార్మికులను కట్టు బానిసలుగా చేసి కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో పారిశ్రామిక సంస్థల్లో వంద మంది కార్మికులు పని చేస్తే కార్మిక చట్టాలు వర్తించేవని ప్రస్తుతం మోడీ ప్రభుత్వంలో 3 వందల మంది కార్మికులు ఉంటేనే కార్మిక చట్టాలు వర్తించేలా చట్టాన్ని చేయటంతో 70 శాతం మంది కార్మికులకు కార్మిక చట్టాలు వర్తించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వై రవీంద్రబాబు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ రంగ సంస్థలు బ్యాంకులను, రక్షణ రంగం ఎల్ఐసి, బొగ్గు పరిశ్రమలు, విమానాలు, నౌకాశ్రయాలను ప్రైవేటు కంపెనీలకు దారా దత్తం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు పన్నుల రూపంలో ప్రజల నుంచి వసూలు చేస్తున్న వేల కోట్ల రూపాయలను బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఉపయోగించాలని అన్నారు. అప్పుడే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగానికి న్యాయం జరుగుతుందన్నారు. సీపీఐ మండల కార్యదర్శి జిపి రామారావు మాట్లాడుతూ మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు కార్పొరేట్ రంగానికి మేలు కలిగించేలా ఉన్నాయని ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన డబ్బులను ఆదానీ, అంబానీ కంపెనీలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను పరిరక్షిస్తూ రక్షణ కల్పించాలని తక్షణమే 4 లేబర్ కోడ్ ఎత్తివేయాలని కోరారు. ఈ సందర్భంగా డీహెచ్ఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం గద్దె ఎక్కిన పిదప దళితుల మీద మైనార్టీల మీద మహిళల మీద దాడులు ఎక్కువైనాయన్నారు. ఇందుకు అజెండా పేరుతో మైనార్టీల మీద దాడులు చేయడం వారిని అనగా తొక్కడం అతని పరిపాటి అయిందన్నారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి షేకె గులాం హుస్సేన్ మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకు పేదరికం పెరిగిపోతుందని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుంది తప్ప పేదల సమస్యలు తీర్చడం లేదని ఆయన అన్నారు. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు శ్రీదేవి మాట్లాడుతూ స్కీం వర్కర్ల చేత వెట్టి చాకిరీ చేయిస్తున్నారని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వెంటనే వారిని ఆదుకోవాలని ఆమె కోరారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పవన్ మాట్లాడుతూ కోవిడ్ కాలంలో కోవిడ్ సిబ్బందిని ఏర్పాటు చేసి వెట్టిచాకిరి చేయించుకున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారిని పేర్మినెంట్ చేయకుండా కేవలం రూ.8 వేల జీతానికి కొనసాగించడం చాలా దారుణం అన్నారు. ముందుగా మున్సిపాలిటీ కార్మికులు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి, ఆసుపత్రి మధ్యాహ్న భోజన నిర్వహకులతో పాటు ఇతర ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు హనీఫ్ నగర్ నుంచి భారీ ర్యాలీగా ఒంగోలు బస్టాండ్, ఎమ్మెస్సార్ రోడ్, వైఎస్ఆర్ రోడ్డు మీదుగా పామూరు బస్టాండ్ నుంచి ఆర్డీఓ కార్యాలయ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు పుట్ట సుబ్బారావు, షేక్ ఖాదర్ భాష, ఏఐఎస్ఎఫ్ నాయకులు షేక్ తాహిద్, సయ్యద్ ఇఫ్రాజ్, గణేష్ , స్కూల్ ఆయా వర్కర్స్ యూనియన్ నాయకులు దాసరి సునీత, పుల్లమ్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ నాసర్, గంగవరపు కిరణ్, కోటయ్య, చింతకుంట్ల రవి, డ్రింకింగ్ వాటర్ సప్లై వర్కర్స్ యూనియన్ నాయకులు పిచ్చిరెడ్డి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అంకమ్మ, కోటయ్య, పుస్తెల వెలుగొండయ్య, జడ బాలకోటయ్య, ఎనుబరి ప్రభాకర్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీదేవి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు డ్రోన్లతో నిఘా

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : అసాంఘిక కార్యకలాపాల కట్టడి,నేరాల నియంత్రణలో డ్రోన్ల ద్వారా నిఘా కీలకమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన 6 డ్రోన్లను దాతలు బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ చేతుల మీదుగా సంబంధిత పోలీస్ అధికారులకు అందజేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినూత్న ఆలోచనలతో ప్రేరణ పొందిన దాతలు, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ,నేర నియంత్రణ,నిఘా,విపత్తుల నిర్వహణ కోసం సామాజిక బాధ్యతతో,సేవా దృక్పథంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన డి.జె.ఐ మినీ 3 డ్రోన్లను జిల్లా పోలీస్ శాఖకు బహూకరించారు.పోలీస్ శాఖ తరఫున దాతలను జిల్లా ఎస్పీ ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. నిజాంపట్నం పోలీస్ స్టేషన్‌కు రాఘవేంద్ర ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ తరఫున కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటకృష్ణారెడ్డి ఒక డ్రోన్,నిజాంపట్నంలోని ఏబిఏడి ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్,బ్లూ పెర్ల్ మెరైన్ కంపెనీలు సంయుక్తంగా మరో డ్రోన్,మొత్తంగా రెండు డ్రోన్లను బహూకరించారు.రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్‌కు రేపల్లెలోని డి.పి.ఎస్ ఫుడ్స్ వారు ఒక డ్రోన్,భట్టిప్రోలు పోలీస్ స్టేషన్‌కు కొల్లూరు మండలం జువ్వలపాలం చెందిన వేములపల్లి రవికిరణ్ ఒక డ్రోన్,చెరుకుపల్లి పోలీస్ స్టేషన్‌కు చెరుకుపల్లి మండలంలోని ఎస్ఎస్ఎల్ టెక్స్టైల్స్ వారు ఒక డ్రోన్,వేమూరు పోలీస్ స్టేషన్‌కు హైదరాబాద్‌కు చెందిన యోషిత హౌసింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఒక డ్రోన్ బహూకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని స్మార్ట్ పోలీసింగ్ వైపు అడుగులు వేస్తున్న జిల్లా పోలీస్ శాఖను మరింత పటిష్టం చేసేందుకు ఈ డ్రోన్లు మద్దతుగా నిలుస్తాయని తెలిపారు. దాతలు కొత్తగా అందజేసిన 6 డ్రోన్లను రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్‌కు-1, భట్టిప్రోలు పోలీస్ స్టేషన్‌కు -1,చెరుకుపల్లి పోలీస్ స్టేషన్‌కు - 1,వేమూరు పోలీస్ స్టేషన్‌కు -1, నిజాంపట్నం పోలీస్ స్టేషన్‌కు -2 చొప్పున అందజేశామని తెలిపారు. డ్రోన్లను సమర్థవంతంగా వినియోగించుకుని నేర నియంత్రణలో పటిష్టంగా వ్యవహరించాలని సంబంధిత పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రేపల్లె డీఎస్పీ ఏ.శ్రీనివాసరావు, రేపల్లె టౌన్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున రావు,రేపల్లె రూరల్ సీఐ సురేష్ బాబు, వేమూరు సీఐ ఆంజనేయులు,నిజాంపట్నం,భట్టిప్రోలు,వేమూరు,చెరుకుపల్లి ఎస్ఐలు దాతలు పాల్గొన్నారు.

## దేవాలయాల భూముల కౌలు బహిరంగ వేలం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీలింగోద్భవ స్వామి వారి దేవస్థానానికి చెందిన సంగుపాలెం కోడూరు గ్రామంలోగల1.80 సెంట్లు మాగాణి భూమి, శ్రీచెన్నకేశవ స్వామి వారి దేవ స్థానం చందోలు గ్రామానికి సంబంధించిన రాంభోట్లవారిపాలెం గ్రామంలో గల సర్వే నంబర్ 299 లో గల 8 ఎకరాల 19 సెంట్లు మాగాణి భూములకు సంబంధించి న కౌలు హక్కు బహిరంగ వేలంను ఈ నెల 11న శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుండి శ్రీబగళ ముఖి అమ్మవారి దేవస్థానం కళ్యాణ మండపంలో వేలంపాట జరుగుతుందని ఆలయాల కార్యనిర్వహణాధికారి జి.నరసింహమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గలవారు రూ.5 వేలు ప్రథమ ధరావత్ చెల్లించి పాటలో పాల్గొనవచ్చునని అయన తెలిపారు.